ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఫిబ్రవరి 21, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- II నంబరు -- 3

శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 2

## THURSDAY, THE 21ST FEBRUARY, 2008

**12 L.A. XIII S. VOL-- II No. - 3**

**2 - Phalgun, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : తొమ్మిదవ రోజు)**

**గురువారము, ఫిబ్రవరి 21, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

------------

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. The first adjournment motion given notice of by Sri Ch.Rajeshwar Rao Garu and others regarding the need to recommend to the Central Government to recognize the Telugu as Ancient Language, is disallowed.

The second adjournment motion given notice of by Dr G Vijay Rama Rao Garu and others regarding the need to adopt a resolution for separate Telangana State, is disallowed.

The third adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the negligent attitude of the Government in allocating 10% of funds in the budget for S.C., S.T., B.C. and Minorities even though their population is more than 80%, is disallowed.

The fourth adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the measures to be taken to control the prices and to strengthen the public distribution system and also to issue of white ration cards instead of pink colour ration cards to all eligible poor people, is disallowed.

The fifth and last adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the need to recover the rupees 600 crores car fraud undarthed by transport commissioner and return to customers is disallowed.

(తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి " తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించాలి.' ' తెలుగు భాషకు ఆదరణ కల్పించాలి ' అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

(ఈ దశలో టిఆర్ఎస్ గౌరవ సభ్యులు కొంతమంది ప్లకార్డులు చేత బట్టుకొని స్పీకర్ పోడియం వద్దకు చేరుకొని 'జై తెలంగాణ, జై జై తెలంగాణ ' అనే నినాదాలు చేసారు.)

(సిపిఎం గౌరవ సభ్యులు శ్రీ ఎం ఎ గఫూర్ ఆధ్వర్యంలో సిపిఎం సభ్యులు కొంత మంది స్పీకర్ పోడియం మరోవైపుకు ప్లకార్డులతో చేరుకొని "యస్సీ, యస్టీ, బీసీ, మైనారిటీలకు వారి జనాభాకు దామాషాలో బడ్జెట్ కేటాయింపులు చేయాలి.')

(యస్సీ, యస్టీ, బీసీ, మైనారిటీలకు జనాభా దామాషాలో కేటాయింపులు పెంచుతూ బడ్జెట్ సవరించాలి అంటూ నినిదాలు చేయసాగారు. )

మిస్టర్ స్పీకర్: బడ్జెట్ సెషన్స్ మధ్యలో వున్నాము. మీరు లేవనెత్తిన ప్రతి అంశాన్ని ఈ రోజు బడ్జెట్‌లో మాట్లాడానికి అవకాశం వుంది. నోముల నర్సింహాయ్య గారు మీరు అడిగిన ఆ సబ్జెక్ట్ ఇప్పుడు మీరు బడ్జెట్ కేటాయించ లేదని అన్నారు. ఎందుకు కేటాయించ లేదు. ఎంత కేటాయించాలి అనేది ఇప్పుడు ఈ రోజే మాట్లాడుతారు. ఇప్పుడు తెలుగు భాష విషయంలో అది మీ అందరికి తెలుసు. అది కేంద్ర ప్రభుత్వానికి

వ్రాయడం జరిగింది. దానిపై చర్చ జరుగుతుంది. ఈ రోజు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతారు. దానిలో take up చేయడానికి స్కోప్ వుంది. ఈ రోజే బడ్జెట్ మొదటి రోజు, మీరు మాట్లాడే అవకాశం ఈ రోజే వుంది. బడ్జెట్‌లో ఎవరికి ఎంత కేటాయించారనేది వుంది. బడ్జెట్ మీద మీరే మాట్లాడుతున్నారు. దాని sanctity కూడా మీరు అర్థము చేసుకోండి. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎప్పుడు ఇస్తారు. మీకు మాట్లాడానికి స్కోప్ లేదా? ఈ రోజు మీరు మాట్లాడే అవకాశం వుంది. మీ మీ అభిప్రాయాలు అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై తెలుపండి. ఈ విధంగా పోడియం దగ్గరకు రావడం ఏమిటి?

( పోడియం వద్ద వున్న సి.పి.ఐ.,(యం) సభ్యులు సామాజికి తరగతులకు న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేసారు )

( పోడియం వద్ద వున్న టి.ఆర్.ఎస్., సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అనే నినాదాలు చేసారు )

MR.SPEAKER:- Hon'ble Members, Hon'ble Floor Leaders ఈ రోజే బడ్జెట్‌పై మొదటి రోజు చర్చలో మీకు అన్ని అవకాశాలు వున్నాయి. మీరు అలిగేషన్స్ పైన, రేషన్ కార్డు పైన, తెలంగాణ రాష్ట్రం పైన, తెలుగు భాష పైన, మీరు ఏది మాట్లాడాలన్నా ఈ రోజు స్కోప్ వుంది. మీకు అన్ని తెలిసి కూడా ఈ విధంగా మాట్లాడడం it is not good. You are all aware of it.

( పోడియం వద్ద వున్న టి.ఆర్.ఎస్., సభ్యులు తెలంగాణపై అసెంబ్లీలో తీర్మానము చేయాలి, అనే నినాదాలు చేసారు )

( పోడియం వద్ద వున్న సి.పి.ఐ.,(యం) సభ్యులు జనాభాలో దామాషా పద్ధతిలో బడ్జెట్ కేటాయింపులు చేయాలి అంటూ నినాదాలు చేసారు )

బడ్జెట్‌లో ఇప్పుడు చర్చనే కాలేదు. It is of no use. డా. విజయ రామా రావు గారు తెలంగాణ గురించి ఏ అంశాలు, ఏ విధంగా అయిన ఎంత సేపు అయిన మాట్లాడానికి అవకాశం ఇస్తాము. మాట్లాడండి. For CPI and CPI (M) my appeal is the adjournment motion is not warranted. ఈ రోజు అవసరము లేదు. ఎందుకంటే ఈ రోజు మాట్లాడానికి స్కోప్ వుంది. I am sorry, there is a scope for discussion. Please, go back to your seats. Please go back. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని అంటున్నారు. ఈ చర్చ బడ్జెట్ పైనే కదా. అక్కడ మాట్లాడకుండ ఇక్కడికి రావడం అనేది అన్యాయం.

( పోడియం వద్ద వున్న టి.ఆర్.ఎస్., సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అనే నినాదాలు చేసారు )

డా. విజయ రామా రావు గారు తెలంగాణ గురించి ఎవరెవరు ఏమేమి అన్నారో చెప్పండి మీరు.

( పోడియం వద్ద వున్న టి.ఆర్.ఎస్., సభ్యులు తెలంగాణపై అసెంబ్లీలో తీర్మానము చేయాలి, అనే నినాదాలు చేసారు )

MR.SPEAKER:- The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 8.37 A.M.)

**ఉ.9.00**

**(స్వల్ప విరామానంతరం సభ ఉదయం 9.01 గంటలకు తిరిగి సమావేశమయ్యింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

( తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి " తెలుగుభాషకు ప్రాచీన హోదా కల్పించాలి" 'తెలుగు భాషకు ఆదరణ కల్పించాలి' అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు.)

(ఈ దశలో టిఆర్ఎస్ గౌరవ సభ్యులు కొంతమంది ప్లకార్డులు చేతబట్టుకొని స్పీకర్‌పోడియం వద్దకు చేరుకొని 'తెలంగాణా అడిగితే సస్పెండ్ చేస్తారా' అని ప్రశ్నిస్తూ " తెలంగాణాపై తీర్మానం చేయాలి"……….. 'జై తెలంగాణా……. జైజై తెలంగాణా'….. అంటూ నినాదాలు చేయసాగారు.)

( సిపిఎం గౌరవ సభ్యులు శ్రీ ఎం ఎ గఫూర్ ఆధ్వర్యంలో సిపిఎం సభ్యులు కొంతమంది స్పీకర్ పోడియం మరోవైపుకు ప్లకార్డులతో చేరుకొని "ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు వారి జనాభా దామాషాలో బడ్జెట్ కేటాయింపులు చేయాలి"………

' ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జనాభా దామాషాలో కేటాయింపులు పెంచుతూబడ్జెట్ సవరించాలి' అంటూ నినాదాలు చేయసాగారు. )

MR.SPEAKER: Gafoor Sab, my appeal to you is, please participate in the debate.

جناب اسپیکر صاحب (ایم اے غفور صاحب سے مخاطب ہوکر): غفور صاحب! آپ تو بہت disciplined ممبر ہیں۔
You are a very discplined Member. آپ یہاں کیوں آئے؟ آپ کوتو بات کرنے کا موقع دیا جارہا ہے۔

ఈ రోజున బడ్జెట్ ప్రసంగంపై చర్చ ఉంది. మీరు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో, దానిపై మీరు ఏమి చెప్పదలచుకున్నారో, ఏమి సవరింపులు చేయాలనేది అప్పుడు మీరు చెప్పటానికి అవకాశముంటుంది. మీరు ఏమి చెప్పాలనుకున్నా ఆ చర్చలో పాల్గొన్నప్పుడు చెప్పండి.

( స్పీకర్ పోడియం వద్ద నున్న టిఆర్ఎస్ గౌరవ సభ్యులు " తెలంగాణాపై తెలంగాణా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు విప్పాలి……. 'జై తెలంగాణా……. జై జై తెలంగాణా '………. అంటూ నినాదాలు చేయసాగారు.)

( సిపిఎం గౌరవ సభ్యులు " సామాజిక తరగతులకు బడ్జె ట్ కేటాయింపుల్లో న్యాయం జరగాలి "……. 'ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జనాభా దామాషాలో నిధులు కేటాయించాలి '……. అంటూ నినాదాలు చేయసాగారు.)

(టిఆర్ఎస్ గౌరవ సభ్యులు "తెలంగాణా ప్రాంతీయ వివక్షత నశించాలి "……. 'తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి'…… "తెలంగాణా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు విప్పాలి " …. అంటూ నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: రెండు పార్టీల వాళ్లు రెండు వైపులా నిలబడి ఈవిధంగా పట్టింపుల్లో వుంటే హౌస్ ఏవిధంగా ఫంక్షన్ అవుతుంది? You put your demands. What is this? Now, please go back to your seats. Vijay Rama Rao Garu, everyday, it is the same thing. We will not achieve anything like this. This is not the way. Let the House move. Please go back to your seats…….. My last appeal to the Members - Please go back to your seats. The House is adjourned for 15 minutes.

**(Then the House is adjourned at 9.07 AM)**

**(After the break, the House re-assembled at 10.15 a.m. with the Hon'ble Speaker in the Chair).**

(పోడియం దగ్గర వున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు – జై తెలంగాణా, జై జై తెలంగాణా , తెలంగాణా రాష్ట్రం కోసం శాసనసభలో తీర్మానం చేయాలి – అంటూ పెద్ద పెట్టున పదేపదే నినాదాలు చేశారు. )

(అదే విధంగా పోడియం దగ్గర వున్న సిపియం పార్టీ సభ్యులు –సవరించాలి సవరించాలి బడ్జెటును సవరించాలి, జనాభా దామాషా లో బడ్జెటు కేటాయింపులు చేయాలి – అంటూ నినాదాలు చేశారు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

MR. SPEAKER : Except the postponed Questions, rest of the Questions are deemed to have been answered. ఇప్పుడు మనం నేరుగా బడ్జెటుపై చర్చ చేపడుతున్నాం, whatever you want to speak on the budget, you can speak. Kindly avail that opportunity. బడ్జెటుపై చర్చ వుంది కాబట్టి మీరంతా మాట్లాడండి. If the House is to continue, my appeal is మీరు లేవనెత్తిన ప్రతి అంశాన్ని ఇప్పుడు బడ్జెటులో మాట్లాడే స్కోపు వుంది. Kindly avail it. All the Parties have given Adjournment Motions, ఏ పార్టీల వాళ్లయితే వాయిదా తీర్మానాలు ఇచ్చారో, వాళ్లు ఆ అంశాలపై మాట్లాడడానికి అవకాశం వుంది ఇప్పుడు . I will give you opportunity to speak on the Budget. ఇప్పుడు బడ్జెటుపై చర్చకు వెళుతున్నాం, అందులో అవకాశం వుంటుంది, మీరంతా మాట్లాడండి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు – తెలుగును విస్మరించిన కేంద్రం, తెలుగువారి పరువును తాకట్టుపె ట్టిన రాష్ట్రం – అని వ్రాసి వున్న పేపర్ బ్యానర్లను సభలో ప్రదర్శించారు. )

(పోడియం దగ్గర వున్న టిఆర్‌యస్ పార్టీ సభ్యులు తెలంగాణాపై, సిపియం పార్టీ సభ్యులు జనాభా దామాషా పై బడ్జెటు కేటాయింపులు చేయాలంటూ నినాదాలు చేస్తూనే ఉన్నారు. )

మీకందరికీ మాట్లాడే అవకాశం ఉన్నపుడు why all this ? Please go back,బడ్జెటు ప్రసంగంపై చర్చ వుంది, మీరంతా దానిపై ఇప్పుడు మాట్లాడండి. I can appeal if there is one Party,three different Parties on three different issue. Everybody has got an option and opportunity to take up the issues. Please, go back. మీకు మాట్లాడడానికి స్కోపు వుంది, ఇప్పుడు బడ్జెటుపై చర్చ వుంది కాబట్టి దాంట్లో అడగండి .

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, శాసనసభా కార్యక్రమాలు జరుగుతున్న తీరు రోజురోజుకు బాధాకరంగా తయారవుతోంది. ఈరోజు బడ్జెటు మీద ఎవరికి తోచిన అంశం వారు ప్రస్తావించడానికి అవకాశం వుంది. మిగిలిన డిస్కషన్స్‌లోనైతే కొంత లిమిటెడ్‌గా వుంటుంది. బడ్జెటు మీద జనరల్ డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేసే

వాళ్లు తాము ప్రస్తావించదలుచుకున్న అంశాలను ప్రస్తావించవచ్చు . అవకాశం ఇక్కడ వుండగానే, అది మరొక రోజో మరొక రోజో కాదు, అది ఈవాళే అవకాశం వుండీ , ఆ అవకాశాన్ని వినియోగించుకోకుండా ఈ రకంగా సభా కార్యక్రమాలకు విఘాతం కలిగించడం ప్రభుత్వానికి కాదు, ప్రజలు ఒక రకమైన అసహనంతో ఏమి ఈ సభ జరిగే తీరు అని అనుకుంటున్నారు. నా రిక్వెస్ట్ ఏమంటే మీకున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. మీరు లేవనెత్తాలనుకున్న అంశాల మీద మాట్లాడండి, దానికి ప్రభుత్వం సముచితమైన సమాధానం చెబు తుంది, అంతేగానీ సభా కార్యక్రమాలను ఇలా చెడగొట్టుకుని మనకున్న అవకాశాలను పాడు చేసుకోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Yes, that is the appeal from the Legislative Affairs Minister. Please, go back. మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. బడ్జెటుపై మీరు మాట్లాడండి. The issue before the House is Budget. My appeal from the Chair is that ... లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు చెప్పిన విషయమేమంటే, మీరు ఏవైతే వాయిదా తీర్మానాలు ఇచ్చారో, వాటి గురించి ఇప్పుడు బడ్జెటులో మాట్లాడడానికి స్కోపు వుంది. Kindly avail it.

ఉ.10.20

MR.SPEAKER: My appeal to the Members is to go back to their seats. ప్రతి పార్టీకి బడ్జెట్‌పై మాట్లాడడానికి అవకాశం ఉంది. Every party will be given an opportunity. Kindly avail it. ఇప్పుడు 'questions are deemed to have been answered' అని చెప్పాను. ఇప్పుడు బడ్జెట్ పైన ఉంది. మీరు మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. Kindly go back to your seats. I make my last and final appeal. I request you to please go back to your seats.

(టిడిపి సభ్యులు, సిపిఐ(ఎమ్) పార్టీ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

డా.జి. విజయరామారావుః మాకు తీర్మానం తప్ప వేరే ఏదీ కూడా సమ్మతం కాదు.

MR.SPEAKER: Let the House come to order. Otherwise I will have to adjourn.

SRI AKBARUDDIN OWAISI: We want to participate in the debates. Why do you want to adjourn the House? We want to be in the House Sir. We want the House to run. We want the subjects to come.

(టిఆర్ఎస్ సభ్యులు తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం పెట్టాలని పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: You want the House to run. There is a scope to discuss the issues. My appeal is let the Hon'ble Members go back to their seats and avail the opportunity to speak.

I am sorry, I did whatever I could.

The House is then adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 22nd February, 2008.

(The House then adjourned at 10.23 a.m. to meet again at 8.30 a.m. on Friday, the 22nd February, 2008)